అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా టీడీఆర్‌లు ఇవ్వండి

- మలేషియన్ టౌన్‌షిప్ వద్ద 5 ఎకరాల్లో అధునాతన పార్కుకు ప్రతిపాదనలు
- కామునిచెరువుతో పాటు కేపీహెచ్‌పీ 15, 9వ ఫేస్ ఖాళీ స్థలాల అభివృద్ధి
- చెరువులు.. పార్కుల అభివృద్ధిపై హెచ్ఎండీఏ అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష


కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో హెచ్ఎండీఏ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కోట్లాది రూపాయలతో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా (అభివృద్ధి బదలాయింపు హక్కులు) టర్మ్ డిపాజిట్ రిసిప్ట్ (టీడీఆర్)లు ఇచ్చి పనులు చేసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెచ్ఎండీఏ అధికారులు, కార్పొరేటర్లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నల్లచెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా కోట్లాది రూపాయాలతో పనులు చేపట్టినప్పటికీ కోర్టు ఆదేశాలతో వాటిని తొలగించాల్సిన పరిస్థితి వచ్చిందని, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పనులు పూర్తి చేయాలన్నారు.

కేపీహెచ్ మలేషియ టౌన్‌షిప్ వద్ద 5 ఎకరాల్లో అదునాతన పార్కు కోసం ప్రతిపాదనాలు సిద్ధం చేయాలన్నారు. కామునిచెరువు రూ.9.8కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభమ య్యాయని వాకింగ్ ట్రాక్, రేలింగ్, అందమైన బొమ్మలు హెచ్ఎండీఏ అధికారులు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అయ్యప్ప సొసైటీ పరిసర ప్రాంతాల నుంచి వస్తున్న మురుగు నీరు కామునిచెరువులోకి రాకుండా చూడాలని, వాటిని మైసమ్మ చెరువువైపు బదలాయించాలని సూచించారు. 15వ ఫేస్ చిత్తారమ్మ ఆల య సమీపం, 9వ ఫేస్‌లలో ఉన్న ఖాళీ స్థలాల్లో త్వరగా పార్కుల పనులు ప్రారంభించాలన్నారు. ఐడీఎల్ చెరువు పనులు కూడా ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎండీఏ అధికారు లు జగన్‌మోహన్‌రావు, డీఈ రామారావు, ఏఈ శివారెడ్డి కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, సబియాగౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

పార్కులను పట్టించుకునే వారేరి?

గత ప్రభుత్వ హయాంలో కూకట్‌పల్లి పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో పార్కులు నిర్మించినట్టు ఎమ్మెల్యే కృష్ణారావు పేర్కొన్నారు. ఎక్కడ చూసిన పార్కులు పూర్తిగా అందవిహీనంగా కనిపిస్తున్నాయని అన్నారు.

అల్లాపూర్‌లో ఎమ్మెల్యే పర్యటన

అల్లాపూర్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ సబీహ బేగం, వివిధ శాఖల అధికారులతో కలిసి శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటించారు. ఈసందర్భంగా ఆయన డివిజన్‌లోని పలు పార్కులను సందర్శించి, బస్తీ దవాఖానాల పనితీరు అక్కడి వసతులపై ఆరా తీశారు. మొదటగా ఎమ్మెల్యే గాయత్రి నగర్‌లోని ఇండోర్ స్టేడియం షటిల్ కోర్టును పరిశీలించి స్థానికులు, క్రీడాకారులతో మాట్లాడి వారి బాగోగులను తెలుసుకున్నారు. వర్షం వస్తే నీరు కురుస్తుందని, స్టేడియం వెలుపల కుర్చీలు లేదా బెంచీలు, షెడ్డు ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం ఆయన సున్నం చెరువు సమీపాన ఉన్న 'రాక్ గార్డెన్ పార్కు'ను, రాజీవ్ గాంధీ నగర్‌లోని మరో పార్కును కూడా పరిశీలించారు. కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డీ.ఈ.శంకర్, ఏ.ఈ.రంజిత్, ఉమాగౌరి, ఆశా, జలమండలి అధికారులు డిజీఎం శివ, మేనేజర్ అన్వేత్, సయద్ అబ్దుల్, యుబిడి అధికారులు మేనేజర్ విజయ రాణి, హార్టీకల్చర్ అసిస్టెంట్ శ్రవణ్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్‌కు సిద్ధం చేయండి

రంజాన్ మాసం సందర్భంగా మసీదుల్లో ప్రార్థనలు చేసుకోడానికి వచ్చే ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలుగుకండా సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మున్సిపల్ అధికారులకు సూచించారు. మసిద్‌ల వద్ద పారిశుధ్యం, నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు... విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

సాయిబాబ ఆలయంలో ఉచిత వైద్య శిబిరం


ప్రసంగిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి సాయికృష్ణ కాలనీలోని సాయిబాబ ఆలయంలో కార్పొరేట్ తరహాలో వైద్య సేవలు అందించడం అభినందనీయమని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఆలయం వద్ద నిర్మించిన ఆస్పత్రిని, ఆస్పత్రిలో అందజేస్తున్న వైద్య సేవలను కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఫల్గుని డాక్టర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక సేవతో పాటు ప్రజలకు వైద్య సేవలు కూడా అందించడం అభినందనీయమన్నారు. సాయిబాబ ఆలయ ట్రస్టీ ఫౌండర్ చైర్మన్ వెంకట్ మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆస్పత్రి తరహాలో ఆర్థోపెడిక్, హృదయ సంబంధిత సేవలు, రేడియాలజీ, గైనకాలజిస్ట్ న్యూరాలజీ, నేత్ర వైద్యులు, పిల్లల వైద్యులు, ఫిజియో థెరిఫీ సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. శనివారం నుంచి ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 వరకు వైద్య పరీక్షలు, సాయంత్రం 5 గంటలకు రిపోర్టులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డా.ఆర్.ఎస్. మూర్తి, ప్రభాకర్, సురేశ్, సావిత్రి, రాగం షాలినియాదవ్, రాధాకిషన్, పావని, మాధవిలత, హరిత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన


సైన్స్ ఫెయిర్‌ను ఉద్దేశించి పసంగిస్తున్న ఎంఈవో కిషన్

బాలానగర్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి మండల పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి మండలి విద్యాకారి కిషన్ ముఖ్య అతిథిగా హాజరై సైన్సు ఫెయిర్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ఎక్స్ పరిమెంట్లను ఆయన పరిశీలించి వాటి పనితీరును తెలుసుకున్నారు. విద్యార్థులు తమ అభిరుచి మేరకు రూపొందించిన నమూనాలు బాగున్నాయని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో స్కూలు హెచ్‌ఎం శారద, అప్స అక్జోనోబుల్ పరివర్తన్ టీం ప్రతినిధులు మల్లుకు లలిత, ఆర్, బుగ్గయ్య, అగస్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అరవింద్, స్కూలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి నిలయంలో విద్యార్థులు



కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విభాగాలకు చెందిన 25 మంది విద్యార్థినీ, విద్యార్థులు శనివారం రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకించి, ఆలోచించేలా చేశామని ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.టి. ఉత్తర ఫల్గుణి, ఎ. గోపాల్, ఎ. సౌజన్య ఉన్నారు. - కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 1(ఆంధ్రజ్యోతి)



- గోకుల్ ప్లాట్స్‌లోని సూర్యం జెన్ నెక్స్ట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం జేఎన్‌టీయూలోని ఆడిటోరియంలో నిర్వహించారు. ఐఆర్ఎస్ మోరం భూపాల్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఎంపికైతే దేశ ప్రజలకు కావాల్సిన అవసరాలను తీర్చవచ్చన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

- కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 1(ఆంధ్రజ్యోతి)

ప్రతిభకు నగదు ప్రోత్సాహం



ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కె.దివ్య, మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బి.కిరణ్‌కు రూ.5వేల చొప్పున శనివారం నగదు బహుమతులు అందజేసినట్టు సంస్థ అధ్యక్షులు విద్యా వెంకట్ తెలిపారు.

- కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 1(ఆంధ్రజ్యోతి)

కొంపల్లిలో తైబజారు వేలం

పేట్‌బషీరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలకసంఘం పరిధిలో తైబజారును నిర్వహించనున్నట్లు కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి తైబజారుకు బహిరంగ వేలంలో పాల్గొనే వారు పురపాలకసంఘం కార్యాలయంలో లక్ష రూపాయల ధరావత్తు చెల్లించి, లక్ష రూపాయలు సాల్వెన్సీ సర్టిఫికెట్‌తో ఈ నెల 11న నిర్వహించే వేలంలో పాల్గొనాలని తెలియజేశారు. మిగతా వివరాలు, దరఖాస్తు ఫారాలను కార్యాలయంలో తెలుసుకోవాలని సూచించారు.

వట్టినాగులపల్లిలో రోడ్డు ప్రమాదం
ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు


గణేశ్వరరావు

రాయదుర్గం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఓఆర్ఆర్ వట్టినాగులపల్లి సర్వీస్‌రోడ్డులో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. టిప్పర్ బైక్‌ను ఢీ కొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గచ్చిబౌలి పోలీసుల వివరాల ప్రకారం.. మణికొండలో నివాసం ఉంటున్న గణేశ్వరరావు(35), మార్కండేశ్వరరావు(31), ఇద్దరు మేస్త్రీ పనిచేసే వారు. పటాన్‌చెరులో పనినిమిత్తం ఉదయం 8గంటలకు బయలుదేరి ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డులో స్కూటీపై వెళ్తుండగా వీరు ప్రయాణిస్తున్న స్కూటీ ఓఆర్ఆర్ వట్టినాగుపల్లి డంపింగ్‌యార్డు వద్దకు రాగానే గుర్తుతెలియని టిప్పర్ వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ప్రమాదంలో గణేశ్వరరావు తలకు తీవ్రగాయాలై అక్కడే మృతిచెందాడు. మరో మేస్త్రీ మార్కండేశ్వరరావు తీవ్రగాయాలకు గురయ్యాడు. గచ్చిబౌలి పోలీసులు గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆలయాభివృద్ధికి కృషి


ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): పాండురంగానగర్ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయాభివృద్ధికి సహకారం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. మూసాపేట డివిజన్ పాండురంగానగర్ ప్రసన్నవేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఆలయాల్లో ఆధ్యాత్మికత కార్యక్రమాలకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. ఆలయ చైర్మన్‌గా బాకారం బుచ్చయ్య ప్రమాణస్వీకారం చేశారు. ఆలయాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏ, బీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూమువేణు, ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి రాఘవేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు అండగా ఉంటుంది

బాలానగర్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం నుంచి రంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షలు మొదలవుతున్న నేపథ్యంలో నియోజకవర్గంలో ముస్లింలతో కలిసి బాలానగర్ పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈద్గాలు, మజీదుల వద్ద ప్రత్యేక ప్రార్థణలకు కావాల్సిన ఏర్పాట్లతో పాటు విద్యుత్, తాగునీరు, రోడ్లు తదితర మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

పూజలకు రావాలని ఆహ్వానం

బాలానగర్ డివిజన్ చరబండ రాజూనగర్ కాలనీలో ఆదివారం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈకార్యక్రమాలకు హాజరుకావాలని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం అందజేశారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.18, బెండకాయ రూ.40, పచ్చి మిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.21, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.19, గోబి పువ్వు రూ.20, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.45, బీట్‌రూట్ రూ.17, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.20, కీర రూ.18, దోసకాయ రూ.28, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.18, కంద రూ.70, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.36, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.9-10, చామగడ్డ రూ.45, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.35, నిమ్మకాయలు రూ.40-50, మునగ కాయలు రూ.08-10, పచ్చి బఠాణి రూ.35, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.180, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.160, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.75, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

జాబ్ మేళాలో 42 మంది విద్యార్థుల ఎంపిక

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాలో మౌఖిక ఇంటర్వ్యూల ద్వారా 42 మంది విద్యార్థులు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ తెలిపారు. టీఎస్‌కేసీ, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కిటెక్ టెక్నాలజీస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగాల కోసం 75 మంది హాజరయ్యారు. ఇంటర్న్‌షిప్‌తో పాటు రూ. 5.2 లక్షల వార్షిక వేతనం ఆఫర్ చేయడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌కేసీ కో-ఆర్డినేటర్ డా.శ్రీనివాసరావు, కన్వీనర్ సుగ్గాల నాగార్జున, జి.గణేష్, అశ్విని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సరఫరాపై ఫిర్యాదు


వాటర్‌బోర్డు డీఎంకు ఫిర్యాదు చేస్తున్న సీపీఐ నాయకులు

హైదర్‌నగర్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని శ్రీశ్రీనగర్‌లో కలుషితనీరు వస్తోందని సీపీఐ కార్యదర్శి కె.మనోచార ఆధ్వర్యంలో కూకట్‌పల్లి వాటర్‌బోర్డు డీఎంకు శనివారం ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన డీఎం ఆయా ప్రాంతాల్లో పర్యటించి కలుషిత నీరుతో పాటు అనేక సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కృష్ణచారి, నాగభూషణం, మల్లికార్జునచారి, యాదగిరి, కిష్టయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు



పారిశుధ్యం పడకేసింది అనే శీర్షిక 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించడంతో కూకట్‌పల్లి మున్సిపల్ శానిటేశన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు స్పందిచారు. అస్‌బెస్టాస్ కాలనీలో పేరుకుపోయిన చెత్త కుప్పలను పూర్తిగా పరిశుభ్రం చేయించారు. దాంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ శానిటేశన్ సిబ్బందిని అభినందిచారు.

- కూకట్‌పల్లి, మార్చి 1(ఆంధ్రజ్యోతి)

విద్యుత్ సమస్యను పరిష్కరించండి


బోయినపల్లి ఏడీఈకి వినతి పత్రం అందజేస్తున్న ముస్లిం మైనారిటీ నాయకులు, మసీద్ పెద్దలు

ఓల్డుబోయినపల్లి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధిలోని మసీదుల వద్ద విద్యుత్ స్థంభాలు, క్లాంపులు ఏర్పాటు చేయాలని ఓల్డుబోయినపల్లి డివిజన్ మైనారిటీ నాయకులు శనివారం ఏడీఈని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు సమస్యను వివరించగా ఆయన లెటర్ హెడ్‌పై ఇచ్చిన వినతి పత్రం బీఆర్ఎస్ నేతలు ఏడీఈకి అందజేశారు. డివిజన్ పరిధిలోని గౌరీనగర్, హస్మత్‌పేట, సుభానీ మసీద్, సిరాజ్ దారుల్ ఖురాన్ మజీద్ వద్ద ఉన్న సమస్యలు పరిష్కరించాలని వారు ఏడీఈకి వివరించారు. మైనారిటీ నాయకులు సయ్యద్ ఇజాజ్, నదీమ్ పాటిల్, షేక్ షకీల్, మహ్మద్ అబ్దుల్ సలాం, నవాజ్‌గౌరీ పాల్గొన్నారు.

రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా


రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ, ఎస్ఐలు

జీడిమెట్ల, మార్చి1(ఆంధ్రజ్యోతి): రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తామని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా శనివారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన రౌడీషీటర్ల ఇళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వారి ప్రవర్తన సరళిని బట్టి ఈ దాడులు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. వారు తమ ప్రరివర్తనను మార్చుకొని, సక్రమమైన మార్గంలో జీవిస్తే అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. లేదంటే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు ప్రేమ్‌సాగర్, సత్యనారాయణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు ఇంకా కొనసాగుతాయని తెలిపారు.



5కే పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క, తదితరులు

5కే రన్ పోస్టర్ ఆవిష్కరణ

హైదర్‌నగర్, మార్చి1(ఆంధ్రజ్యోతి): జాతీయ మహిళా దినోత్సవం మార్చి 16 పురస్కరించుకొని అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యుఎస్, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలని గౌరవిస్తూ ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో అందరూ హాజరు కావాలని మంత్రి కోరారు. ఆరోగ్యంగా, ఆనందంగా పాల్గొంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, కూన సత్యంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మధు, ఎల్లాజీ, యశ్వంత్, పద్మ, గాయత్రి, అవని స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన నమూనాలను వీక్షిస్తున్న ఆర్‌జేడీ విజయలక్ష్మి

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

రాయదుర్గం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. 6 నుంచి 10 తరగతుల విద్యార్థులు రూపొందించిన సుమారు 88 ప్రదర్శన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రదర్శనలో అనేక నమూనాలు ఆలోచింపజేసేవిగా ఉండటంతో పాటు ఆధునిక కాలాంలో విద్యార్థుల మేధోశక్తి పరిపక్వతను తెలియజెప్పేవిగా ప్రదర్శించటం ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనకు విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రదర్శనను తిలకించారు. విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబ్యూట్లను చూసి ఇలాంటి ఆలోచనలను విద్యార్థుల్లో పెంపొందిస్తున్న ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తాజ్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జడ్‌సీ ఉపేందర్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్

శేరిలింగంపల్లి డివిజన్ సమస్యలపై వినతి

గచ్చిబౌలి, మార్చి1 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్‌లో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ శనివారం జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గోపీనగర్‌లో రోడ్లు, మసీద్‌బండ గ్రామంలో జీహెచ్‌ఎంసీ కమ్యూనిటీ హాల్ పునర్‌నిర్మాణం వంటి సమస్యలను ఆయన వినతి పత్రంలో వివరించారు. ఈ సందర్భంగా రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ, లింగంపల్లి డివిజన్ గోపీనగర్ ప్రాంతంలో రోడ్లుసరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఈ విషయంపై గతంలో కూడా వినతి పత్రం అందజేశామని తెలిపారు. దీనికి జడ్‌సీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లేష్, రాజశేఖర్, శివ, శ్రీధర్ పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేస్తున్న ప్రజలు

ఎల్‌ఆర్‌ఎస్ డెస్క్‌కు స్పందన : కమిషనర్

గచ్చిబౌలి, మార్చి1(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఎల్‌ఆర్‌ఎస్ డెస్క్‌కు మంచి స్పందన వస్తోందని, జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఐదేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్న వారు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకునేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. శనివారం వారి అనుమానాలు నివృత్తి చేసుకున్నారని తెలిపారు. సిబ్బంది డెస్క్‌లో ప్రతిరోజు ఉదయం 10.30నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. దరఖాస్తు దారులు ఫీజులు చెల్లించి ప్రభుత్వం ప్రకటించిన రాయితీ పొందాలని, ఈ అవకాశం ఈనెల 31వరకు ఉంటుందని, గడువు దాటిన తర్వాత రాయితీ వర్తించదన్నారు.



విజేతలుగా నిలిచిన గోల్ఫర్లు

గోల్ఫ్ విజేత 'వారియర్స్'

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ (హెచ్‌పీజీఎల్)లో కళింగ వారియర్స్, కాంటినెంటల్ వారియర్స్ జట్లు సంయుక్త చాంపియన్లుగా నిలిచాయి. గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్ జరిగిన ఫైనల్లో ఇరు జట్లు 40-40 స్కోర్లతో సమంగా నిలిచాయి. ఆదిత్య జైన్ (కళింగ) 10-0తో రామ్ ముసునూరి (కాంటినెంటల్)పై, ఆదిత్య బొమ్మరాజు (కళింగ) 10-0తో సురేష్ (కాంటినెంటల్)పై, జగన్‌మోహన్ రెడ్డి (10-0)తో అఖిల్ (కళింగ)పై, నవీన్ (కాంటినెంటల్) 10-0తో మణికాంత్‌రెడ్డి (కళింగ)పై, శ్రీనాథ్ (కాంటినెంటల్) 10-0తో రణధీర్ (కళింగ)పై, రాఘవేంద్ర (కళింగ) 10-0తో గౌతం (కాంటినెంటల్)పై, ఫహీం (కళింగ) 10-0తో కేవీఎస్ఎన్ రెడ్డి (కాంటినెంటల్) పై గెలుపొందారు.

రహదారి ఇలా.. ప్రయాణమెలా?

- శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో రోడ్డు పొడవునా వ్యర్థాలే.?
- అసలే ట్రాఫిక్‌జామ్.. అందునా దారిలో మట్టికుప్పలు
- ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

చందానగర్, మార్చి1 (ఆంధ్రజ్యోతి): చందానగర్, శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో పలు రోడ్లకు ఇరువైపులా వ్యర్థాలు, మట్టి కుప్పలను విచ్చలవిడిగా పడవేస్తున్నారు. దీంతో పాదచారులతో పాటు వాహనదారులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లు కూల్చివేసిన మట్టిని ప్రధాన రహదారులతోపాటు కాలనీల్లోకి వెళ్లే దారులపై రాత్రి సమయాల్లో వదిలివెళుతున్నారు. దీనికి తోడు పలు రహదారులను ఆనుకొని వ్యాపారులు ఇసుక, ఇటుక, కంకర పోసి అమ్ముతున్నారు. జంట సర్కిళ్ల పరిధిలో పలు నాలాల విస్తరణ, అండర్ బ్రిడ్జిలో నిర్మాణాలు, జాతీయ రహదారి విస్తరణ, ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలు అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతున్నాయి. అసలే ట్రాఫిక్‌జామ్‌తో సత మతమౌతున్న వాహనదారులు రహదారులపై పడేస్తున్న వ్యర్థాలతో ఇక్కట్లపాలవుతున్నారు. ద్విచక్ర వాహనాలపై ఇంటి నుంచి బయటకు వెళ్లి రావాలంటేనే చీకాకు వేస్తోందని పలువురు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాపతినిధులు ఈ రోడ్లపైనే రాకపోకలు సాగిస్తున్నప్పటికీ వాటిని పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ నుంచి గోకుల్‌ప్లాట్స్‌కు వెళ్లేదారిలో వ్యర్థాలు

ఈ రోడ్లపక్కన ఎక్కువగా వ్యర్థాలు..

చందానగర్ మంజీర రోడ్లపై, ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ముందు, హుడాకాలనీ సాయిబాబా దేవాలయం రోడ్డు నుంచి చర్చిరోడ్డు వరకు, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి పాపిరెడ్డికాలనీ, చందానగర్ ఎంఎంటీఎస్ వరకు.. ముఖ్యంగా దేవనూరి ఆసుపత్రి ముందు రోడ్డుపై, ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ పాపిరెడ్డికాలనీ నుంచి ఆర్‌టీసీ కాలనీకి వెళ్లే రహదారి పొడవునా వ్యర్థాలు నిత్యం కుప్పలు కుప్పలుగా దర్శనం ఇస్తున్నాయి. హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ నుంచి హైటెక్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే రోడ్డుపై వదిలి వెళుతున్నారు.



పాపిరెడ్డి కాలనీ నుంచి ఆర్‌టీసీ కాలనీకి వెళ్లే రహదారి పక్కన వ్యర్థాలు

కఠిన చర్యలు తీసుకుంటాం

రోడ్లపై మట్టికుప్పలు వదిలే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ఆరు నెలల నుంచి రోడ్లపై వ్యర్థాలు, మట్టికుప్పలు వదిలి వెళ్లిన వారిని గుర్తించి వాటిని వారితోనే తొలగిస్తున్నాం. ఆ తర్వాత వారికి పెనాల్టీ విధిస్తున్నాం. రోడ్లపై వ్యర్థాలు, మట్టికుప్పలు వదిలేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

- ఏసీపీ నాగిరెడ్డి



చందానగర్ ఎంఎంటీఎస్ రోడ్డులో వ్యర్థాలను పరిశీలిస్తున్న మాధవరెడ్డి

రోడ్డుపై వ్యర్థాలను తొలగించాలి

చందానగర్, మార్చి1(ఆంధ్రజ్యోతి): చందానగర్ రైల్వే స్టేషన్ వెనుక నుంచి ఆర్‌టీసీ కాలనీవైపు వెళ్లే రోడ్డులో నిత్యం వ్యర్థాలు కుప్పలుగా ఉంటున్నాయని, అక్కడ చెత్తవేయకుండా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి మాధవరెడ్డి అన్నారు. నమస్తే శేరిలింగంపల్లి అనే కార్యక్రమంలో భాగంగా శనివారం ఆ పార్టీ నాయకులు చందానగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ వెనుక నుంచి ఆర్‌టీసీ కాలనీకి వెళ్లే రహదారిని పరిశీలించారు.

ఉచిత వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి : రాగం

ఖైల్‌కాలనీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ ఎప్పటికప్పుడు ఆరోగ్యంపై శ్రద్ధతీసుకోవాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలో గల పాపిరెడ్డికాలనీలోని జీహెచ్‌ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో నల్లగండ్ల సిటిజన్ స్పెషాలిటీ ఆసుపత్రి- సికింద్రాబాద్ వాకర్స్ టౌన్, జేసీఐ ఇండియా రైజ్ అప్2025 సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఆరోగ్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు కృషి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

రాయదుర్గం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం గచ్చిబౌలి డివిజన్‌లోని గోపన్‌పల్లి తాండా ప్రభుత్వ పాఠశాలలో రూ.50 లక్షల ఎఫ్‌డీఎఫ్ నిధులతో చేపట్టబోయే అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు ఆయన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠశాలల్లో అన్ని వసతులను కల్పించేందుకు కృషిచేస్తున్నామన్నారు. పరిశుభ్రమైన టాయిలెట్లు, స్వచ్ఛమైన తాగునీరు, భోజనశాలలు వంటివి కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ వసతులను వినియోగించుకొని ఏకాగ్రతతో చదువుకోవాలని సూచించారు.



అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

కార్యక్రమంలో ఈఈ రామ్ కుమార్, డీఈ కలీముద్దీన్, ఏఈ శ్యామ్ ప్రసాద్, ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి పరిధిలో...

గచ్చిబౌలి, మార్చి1 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని లింగంపల్లి జిల్లాపరిషత్ పాఠశాల, కొండాపూర్ మాదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి తండాలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్లతో కలిసి శనివారం పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, గంగాధర్‌రెడ్డి, హమీద్‌పటేల్‌తో కలిసి పనులు ప్రారంభించారు.

వట్టినాగులపల్లిలో రోడ్డు ప్రమాదం
ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు



గణేశ్వరరావు

రాయదుర్గం, మార్చి1 (ఆంధ్రజ్యోతి): ఓఆర్ఆర్ వట్టినాగులపల్లి సర్వీస్‌రోడ్డులో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. టిప్పర్ బైక్‌ను ఢీ కొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గచ్చిబౌలి పోలీసుల వివరాల ప్రకారం.. మణికొండలో నివాసం ఉంటున్న గణేశ్వరరావు (35), మార్కండేశ్వరరావు(31), ఇద్దరు మేస్త్రీ పనిచేసేవారు. పటాన్‌చెరులో పనినిమిత్తం ఉదయం 8గంటలకు బయలుదేరి ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డులో స్కూటీపై వెళ్తుండగా వీరు ప్రయాణిస్తున్న స్కూటీ ఓఆర్ఆర్ వట్టినాగుపల్లి డంపింగ్‌యార్డు వద్దకు రాగానే గుర్తుతెలియని టిప్పర్ వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ప్రమాదంలో గణేశ్వరరావు తలకు తీవ్రగాయాలై అక్కడే మృతిచెందాడు. మరో మేస్త్రీ మార్కండేశ్వరరావు తీవ్రగాయాలకు గురయ్యాడు. గచ్చిబౌలి పోలీసులు గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ప్రాపర్టీ షో పరిష్కార వేదికలో ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి, అధికారులు

ప్రాపర్టీ షో.. పరిష్కారానికి చక్కటి వేదిక

చందానగర్, మార్చి1 (ఆంధ్రజ్యోతి): చందానగర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ప్రాపర్టీ షో పరిష్కార వేదికను రెవెన్యూ విభాగం అధికారులు నిర్వహించారు. ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ, ఆదాయపు పన్ను చెల్లింపులో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇది చక్కటి వేదిక అన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపులో ఏ విధమైన సమస్యలున్నా నేరుగా సంబంధించిన అధికారులకు వివరించి లేదా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయ్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన

ఖైల్‌కాలనీ, మార్చి1 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శనివారం నిర్వహించిన మెగాజాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. నిర్మాన్ ఆర్గనైజేషన్ సహకారంతో నిర్వహించిన మేళాకు పలు ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల ప్రతినిధులు పాల్గొని అర్హతగల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.కవిత మేళాను ప్రారంభించి మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలు ఎనలేనివన్నారు. నైపుణ్యం, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అవకాశం లభిస్తుందన్నారు. ఉద్యోగావకాశాలకు ఎదురుచూస్తున్న యువతకు చేయూతనందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన మేళాకు విశేష స్పందన లభించిందన్నారు. 100కుపైగా అభ్యర్థులు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారని, 20మందికి పైగా అభ్యర్థులకు తక్షణమే ఉద్యోగం లభించిందన్నారు. కళాశాల స్థాయిలోనే విద్యార్థులు ఉద్యోగాల్ని సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. మేళాను నిరంతరం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు

ఆలయాభివృద్ధికి కృషి



ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, మార్చి 1(ఆంధ్రజ్యోతి): పాండురంగానగర్ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి సహకారం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. మూసాపేట డివిజన్ పాండురంగానగర్ ప్రసన్నవేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఆలయాల్లో ఆధ్యాత్మికత కార్యక్రమాలకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. ఆలయ చైర్మన్‌గా బాకారం బుచ్చయ్య ప్రమాణస్వీకారం చేశారు. ఆలయాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏ, బీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూముువేణు, ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి రాఘవేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు అండగా ఉంటుంది

బాలానగర్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం నుంచి రంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షలు మొదలవుతున్న నేపథ్యంలో నియోజకవర్గంలో ముస్లింలతో కలిసి బాలానగర్ పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈద్గాలు, మజీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలకు కావాల్సిన ఏర్పాట్లతో పాటు విద్యుత్, తాగునీరు, రోడ్లు తదితర మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.



సీఎంఓగా నియమితులైన డాక్టర్ అలోక్‌కుమార్‌కు జ్ఞాపికను అందజేస్తున్న విశ్రాంత కార్మికులు

రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన సేవలు అందించాలి

ఖైల్‌కాలనీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కార్మికులతో సరిసమానంగా రిటైర్డ్ ఉద్యోగులకు బీహెచ్‌ఈఎల్ జనరల్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని మాజీ కౌన్సిలర్, రిటైర్డ్ ఇంజనీర్ గుర్రపు రవీందర్‌రావు చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ అలోక్ కుమార్ పట్నాయక్‌ను కోరారు. భెల్ జనరల్ ఆసుపత్రి నూతన సీఎంఓగా పదోన్నతి పొందిన సందర్భంగా పలువురు ఉద్యోగులు, విశ్రాంతి కార్మికులు ఆయనను సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో మాజీ అధికారులు అవ్వారు యాదయ్య, శివప్రసాద్, ప్రసాద్‌రావు, గాంధీ చౌందరీ, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు : ఈటల

దుండిగల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం మెడలు వంచి దుండిగల్ గ్రామంలో రైతుల భూములను ఇప్పించేందుకు బీజేపీ పార్టీ రైతుల పక్షాన వారికి అండగా ఉంటుందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. దుండిగల్ గ్రామంలో మేడ్చల్ బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా ఆ భూములే జీవనాధారంగా మూడుతరాల వారు సాగు చేసుకుంటున్న రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. ముందుగా, నోటీసులు, ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వకుండా దౌర్జన్యంగా వారి భూములను లాక్కోవడం తగదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్



రాష్ట్రపతి నిలయంలో విద్యార్థులు

కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విభాగాలకు చెందిన 25 మంది విద్యార్థినీ, విద్యార్థులు శనివారం రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకించి, ఆలోచింపజేశేలా చేశామని ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.టి. ఉత్తర ఫల్గుణి, ఎ. గోపాల్, ఎ. సౌజన్య ఉన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 1

గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొన్న వాహనం



చికిత్స పొందుతున్న వ్యక్తి

దుండిగల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : గుర్తు తెలియని వాహనం గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బౌరంపేట్ స్నేక్‌పార్కు దారిలో 45 సంవత్సరాల గుర్తుతెలియని వ్యక్తిని వాహనం ఢీకొట్టింది. దీంతో స్థానికులు దుండిగల్ పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలపాలైన వ్యక్తిని సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వ్యక్తి స్పృహలో లేడని, అతడి ఒంటిపై తెల్లని పంచె, ఎరుపురంగు టీషర్టు ధరించి ఉన్నాడని, దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. లేదా 8712663279, 8341951951 నంబర్లకు సమాచారాన్ని ఇవ్వాలన్నారు.

రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా

జీడిమెట్ల, మార్చి1(ఆంధ్రజ్యోతి): రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తామని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా శనివారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రౌడీషీటర్ల ఇళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వారు తమ ప్రవర్తనను మార్చుకుని, సక్రమమైన మార్గంలో జీవిస్తే అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. లేదంటే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎస్ఐలు ప్రేమ్‌సాగర్, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో శ్రీఉమామహేశ్వరస్వామి నల్లపోచమ్మ దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించినందుకు ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆయన కార్యాలయంలో కలిశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పితాని శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు రామచంద్రనాయక్, బాలకృష్ణ, రమణ, ధనలక్ష్మి, నాగరాజు పాల్గొన్నారు.

- నిజాంపేట్ (ఆంధ్రజ్యోతి)

మ్యాన్‌హోల్ శిథిలం.. పొంచి ఉన్న ప్రమాదం

కుత్బుల్లాపూర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపునగర్, సంజీవయ్యనగర్ కాలనీ మధ్యలో ఉన్న రోడ్డులో మ్యాన్‌హోల్స్ శిథిలావస్థకు చేరుకున్నాయి. సంవత్సరాల క్రితం వేసిన వీటిపైనుంచి వాహనాలు వెళ్లడంతో శిథిలమయ్యాయి. రాత్రి సమయంలో అటుగా వెళ్లే పాదచారులు, వాహనదారులు అందులో పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని, సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



రోడ్డు మధ్యలో శిథిలమైన మ్యాన్‌హోల్

టౌన్ ప్లానింగ్‌ను పట్టించుకోరా?

ప్రభుత్వ రాబడికి గండి ● ముడుపుల మత్తులో అధికారులు

షాపూర్‌నగర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీలు అక్రమ కట్టడాలకు అడ్డాగా మారాయి. ఇక్కడ అవినీతికి టౌన్‌ప్లానింగ్ అధికారులే కారణం అనడంలో ఎలాంటి సందేహం లేదు. అక్రమ నిర్మాణదారులు ఇచ్చే అవినీతి సొమ్ముకు ఆశపడి అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. నిర్మాణాలకు తీసుకొనే పర్మిషన్ వేరు. కట్టేది వేరేవిధంగా ఉంటుందని, దీంతో ప్రభుత్వ రాబడికి గండికొడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.



సూరారం సిద్ది వినాయకనగర్‌లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు

కఠిన చర్యలు

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని గాజులరామారం సర్కిల్ డీసీ మల్లారెడ్డి హెచ్చరించారు. పర్మిషన్ల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని, దానికి విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదు. త్వరలోనే అక్రమ నిర్మాణదారులపై కొరడా ఝుళిపించనున్నట్లు తెలిపారు.

- మల్లారెడ్డి, సర్కిల్ ఉప కమిషనర్



షాపూర్‌నగర్‌లో అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనం

సర్కిల్ పరిధిలో జరిగే నిర్మాణాలపై చర్యలు తీసుకోపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారులను ఎంతమందిని మార్చినా, కొత్తగా వచ్చినా ముడుపుల మత్తులో జోగుతున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు అందినంత దండుకొంటూ అవినీతికి పాల్పడే అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఆస్తి పన్నుల పరిష్కార వేదికకు స్పందన కరువు

కుత్బుల్లాపూర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : ఆస్తి పన్నుల చెల్లింపుల విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు జీహెచ్‌ఎంసీ ప్రతి శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆస్తి పన్నుల పరిష్కార(పీటీపీ) వేదికను నిర్వహిస్తోంది. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో కేవలం ఇద్దరు మాత్రమే ఫిర్యాదు చేసినట్లు అధికారులు తెలిపారు. గత శనివారం ఒకరితో కలుపుకుని మొత్తం రెండు వారాల్లో 3 దరఖాస్తులు మాత్రమే రావడం గమనార్హం. ప్రజల్లో అవగాహన కల్పించకపోవడం వల్లే స్పందన రావడంలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప కమిషనర్ నర్సింహ తెలిపారు.

కొంపల్లిలో తైబజారు వేలం

పేట్‌బషీరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలకసంఘం పరిధిలో తైబజారును నిర్వహించనున్నట్లు కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి తైబజారుకు బహిరంగ వేలంలో పాల్గొనే వారు పురపాలకసంఘం కార్యాలయంలో లక్ష రూపాయల ధరావత్తు చెల్లించి, లక్ష రూపాయలు సాల్వెన్సీ సర్టిఫికెట్‌తో ఈ నెల 11న నిర్వహించే వేలంలో పాల్గొనాలని తెలియజేశారు. మిగతా వివరాలు, దరఖాస్తు ఫారాలను కార్యాలయంలో తెలుసుకోవాలని సూచించారు.



కొలన్ హన్మంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సంక్షేమసంఘం సభ్యులు

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం

నిజాంపేట్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జర్నలిస్టు కాలనీ, ప్రగతినగర్ శిల్ప ప్యారడైస్ కల్చర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్థానికంగా నెలకొన్న సమస్యలపై బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం పలు శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పుస్తకావిష్కరణలో ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

షాపూర్‌నగర్, పేట్‌బషీరాబాద్, జీడిమెట్ల, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సాయిబాబా నగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రావు భవనంలో జైభీం మహాసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీఆర్‌ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సత్యనారాయణ, రావుల శేషగిరి, మాజీ కౌన్సిలర్ కిషన్‌రావు, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు పి.భాస్కర్, జేబీ మహాసేన రాష్ట్ర అధ్యక్షులు జి.అశోక్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, అవిజే జేమ్స్, అమరబాబు, సిద్దయ్య, సత్యనారాయణ, ఐలయ్యగౌడ్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ధ్యేయం

కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయమని బీఆర్‌ఎస్ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఆంధ్ర పాలిమర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లోని కార్మికులు, పరిశ్రమ యాజమాన్యంతో ఆయన సమావేశమై పర్మినెంట్ కార్మికుల వేతన సవరణపై చర్చించారు. కార్మికుల వేతనాన్ని రూ.5 వేల 8 వందల నుంచి రూ.7 వేల 6 వందల వరకు పెంచుతూ యాజమాన్యంతో మాట్లాడి ఎమ్మెల్యే ఒప్పించారు. దీంతో కంపెనీ యాజమాన్యం తమ డిమాండ్లపై స్పందించడంతో కార్మికులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల హెచ్ఆర్ సురేష్‌బాబు, యూనియన్ ప్రధాన కార్యదర్శి రసూల్, ఉపాధ్యక్షులు బీఎంసీ రమేష్, రవికిరణ్ పాల్గొన్నారు.

ప్రార్థనా మందిరాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రార్థనా మందిరాల్లో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జీడిమెట్ల డివిజన్‌లోని పేట్‌బషీరాబాద్ క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లు, కార్పొరేషన్, మున్సిపాల్టీలలోని మసీదులు, ఈద్గాలలో వసతుల కల్పనపై ఆయన వివిధ శాఖల అధికారులు, మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మసీదులు, ఈద్గాలలో పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సదుపాయం, విద్యుత్ సరఫరాకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులకు ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ, శేషగిరి, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నర్సింహ, ఈఈ కిష్టప్ప లక్ష్మీ గణేష్, ముస్లిం మతపెద్దలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రాములు

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి : ఏసీపీ

పేట్‌బషీరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు అన్నారు. ఉపవాస నెల ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మసీదులు, ముస్లీం పెద్దలు, పేట్‌బషీరాబాద్ సీఐ విజయవర్ధన్‌తో కలిసి ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. యూట్యూబ్, వాట్సాప్‌లో వచ్చే వదంతులను నమ్మవద్దని ముస్లీం పెద్దలకు సూచించారు. స్నేహభావాన్ని పెంపొందించేలా రంజాన్ మాసాన్ని జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మసీద్, ఈద్గా కమిటీల పెద్దలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

రేపటి నుంచి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

పేట్‌బషీరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని గోదారి హోమ్స్‌లోని శ్రీవారి చతుర్థశ 14వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు రేపటి నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ అధ్యక్షులు తిరుమలరావు, ప్రధాన కార్యదర్శి ఎస్ మాధవరెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం అధ్యాయనోత్సవాలు, మంగళవారం పరమపదోత్సవం, విష్వక్సేనారాధన, పుణ్యావచనం, రక్షాబంధనం, మృత్యంగ్రహణం, అంకురార్పణ పూజలు జరుగుతాయన్నారు. చుట్టుపక్కల కాలనీల ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు.

ఘనంగా భాగ్యరథి ఫెస్ట్

పేట్‌బషీరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): భాగ్యరథి డిగ్రీ కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థుల ఆధ్వర్యంలో భాగ్యరథి ఫెస్ట్ 2025 రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి, విద్యార్థులను ఉత్తేజపరిచే ప్రసంగాలను చేశారు. విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల అధినేత వెంకట్‌రెడ్డి, రమేష్‌బాబు, ప్రిన్సిపల్ గోవిందరెడ్డి, డైరెక్టర్ జయశంకర్‌గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న సొంటిరెడ్డి పున్నారెడ్డి

పేదల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

గాజులరామారం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం పేదల అభివృద్ధికి కృషి చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని చిత్తారమ్మదేవినగర్‌లో అధికారులు ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు వెంకటస్వామి, పోచందర్, సతీష్, విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.



అమర వీరులకు నివాళులర్పిస్తున్న మాదిగ దండోర సభ్యులు

ఘనంగా అమర వీరుల దినోత్సవం

దుండిగల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలు వృథా కాలేదని ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మాదిగ సంఘం ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి, జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్‌లు అన్నారు. మాదిగల అమర వీరుల దినోత్సవం సందర్భంగా చింతల్ మున్సిపల్ సర్కిల్‌లో అమరవీరుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. మాదిగ ఎస్సీ ఎ, బీ, సీ, డీల వర్గీకరణ సాధించుకునేందుకు ఎంతటి త్యాగానికైనా వెనుకాడమన్నారు. కార్యక్రమంలో విజయ భాస్కరరావు, రమేష్, నర్సింగులు, బలరామ్, కురుమయ్య, లాలయ్య, డప్పు రామస్వామి, సురేందర్, గణేష్, నరేష్, వెంకట్, శ్రీశైలం పాల్గొన్నారు.

క్రైమ్ సమాచారం

పిల్లల్ని వదిలి ప్రియుడితో వివాహిత జంప్!

- **సోషల్ మీడియాలో ఏపీ యువకుడికి వరంగల్ మహిళ పరిచయం**
- **ఫోన్‌లో చాటింగ్.. భర్త మందలించడంతో ప్రియుడి చెంతకు**
- **ఆచూకీ తెలుసుకొని పట్టుకున్న భర్త.. పరారైన జంట**

పేట్‌బషీరాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): సామాజిక మాధ్యమాలు చక్కటి సంసారాల్లో చిచ్చు పెడుతున్నాయి. వివాహ బంధాలను బలహీనపరిచి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. సోషల్ మీడియాలో పరిచయమైన తన కంటే తక్కువ వయసు ఉన్న యువకుడితో ప్రేమాయణం సాగించిన ఓ మహిళ భర్త పిల్లలను వదిలి ప్రియుడి చెంతకు చేరింది. భార్యపై నిఘా ఉంచిన భర్త వారిద్దరినీ పట్టుకునే ప్రయత్నం చేయగా మస్కా కొట్టి పరారయ్యారు. సీరియల్ తరహాలో మలుపులు ఉన్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఏపీ పల్నాడు జిల్లా మిరియంపల్లికి చెందిన గోపి (25) కంప్యూటర్ కోర్సులో శిక్షణ తీసుకునేందుకు నగరానికి వచ్చాడు. కేపీహెచ్‌బీలోని హాస్టల్ ఉంటున్నాడు. గోపికి ఓ యాప్ ద్వారా వరంగల్ జిల్లా బావోజిగూడెంకు చెందిన సుకన్య(35) పరిచయం అయింది. సుకన్యకు భర్త జయరాజ్ (38)తోపాటు ఇద్దరు పిల్లలున్నారు. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వీరిద్దరూ ఫోన్ నంబర్లు ఇచ్చి పుచ్చుకొని తరచూ మాట్లాడుకునేవారు. గమనించిన జయరాజ్ తన భార్యను మందలించాడు. ప్రియుడి పట్ల ఆకర్షితురాలైన సుకన్య నెల రోజుల క్రితం భర్త, పిల్లలను వదిలి గోపి వద్దకు వెళ్లింది. భార్య ఇంటి నుంచి వెళ్లడంతో జయరాజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 5న మేడ్చల్ సమీపంలోని ఆక్సిజన్ పార్కుకు గోపి, సుకన్య బైక్‌పై వచ్చారు. భార్య కదలికలపై నిఘా పెట్టిన జయరాజ్ పార్కు వద్ద ఇద్దరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకునే ప్రయత్నం చేశాడు. దాంతో ప్రేమ జంట బైక్‌ను వదిలి పరారయ్యారు.

వట్టినాగులపల్లిలో రోడ్డు ప్రమాదం

ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు



గణేశ్వరరావు

రాయదుర్గం, మార్చి1 (ఆంధ్రజ్యోతి): ఓఆర్ఆర్ వట్టినాగులపల్లి సర్వీస్‌రోడ్డులో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. టిప్పర్ బైక్‌ను ఢీ కొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గచ్చిబౌలి పోలీసుల వివరాల ప్రకారం.. మణికొండలో నివాసం ఉంటున్న గణేశ్వరరావు (35), మార్కండేశ్వరరావు(31), ఇద్దరు మేస్త్రీ పనిచేసేవారు. పటాన్‌చెరులో పనినిమిత్తం ఉదయం 8గంటలకు బయలుదేరి ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డులో స్కూటీపై వెళ్తుండగా వీరు ప్రయాణిస్తున్న స్కూటీ ఓఆర్ఆర్ వట్టినాగుపల్లి డంపింగ్‌యార్డు వద్దకు రాగానే గుర్తుతెలియని టిప్పర్ వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ప్రమాదంలో గణేశ్వరరావు తలకు తీవ్రగాయాలై అక్కడే మృతిచెందాడు. మరో మేస్త్రీ మార్కండేశ్వరరావు తీవ్రగాయాలకు గురయ్యాడు. గచ్చిబౌలి పోలీసులు గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ముగ్గురు గంజాయి వినియోగదారులు అరెస్ట్

బంజారాహిల్స్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): గంజాయి వినియోగిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. లక్ష్మీనరసింహనగర్‌లో కొంతమంది గంజాయి వినియోగిస్తున్నట్లు జూబ్లీహిల్స్ పోలీసులకు సంచారం అందడంతో ఎస్ఐ సోమశేఖర్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చెపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురికి పరీక్షలు చేయగా గంజాయి తాగినట్లు తేలింది. నిందితులు లక్ష్మీనరసింహనగర్‌లో ఏకే కిరాణా స్టోర్స్ నిర్వాహకుడు మొహమ్మద్ అక్రం అహ్మద్, ఆటో డ్రైవర్ మొహమ్మద్ రహీమ్ అలియాస్ దంబాబా, హోటల్ కార్మికుడు మొహమ్మద్ మజెర్ అని తేలింది.

ఎంబీబీఎస్ సీటు పేరుతో మోసం

బంజారాహిల్స్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఎంబీబీఎస్ కాలేజీలో అడ్మిషన్ ఇస్తామని చెప్పి రూ.పది లక్షలు తీసుకుని మోసం చేసిన కన్సల్టెన్సీపై కేసు నమోదైంది. ఛత్తీస్‌గఢ్ రాయపూర్‌కు చెందిన సురేంద్రకుమార్ చంద్రకార్ కుమారుడు నీట్ పరీక్ష రాశాడు. బంజారాహిల్స్‌కు చెందిన శ్రీ బాలాజీ కెరీర్ గైడెన్స్ పేరిట రాఘవేంద్ర శర్మ, రాకేష్ సైనీ, గిరీష్ రూపాని ఫోన్ చేసి ఛత్తీస్‌గఢ్‌లోని శ్రీ శంకరాచార్య మెడికల్ కాలేజీలో సీటు ఇప్పిస్తామని చెప్పారు. దీంతో సురేంద్ర, అతని కుమారుడు ఆకాష్ నగరానికి వచ్చి వారికి రూ.10 లక్షలకు డీడీ ఇచ్చారు. కొద్దిరోజులకు ఆకాష్‌కు మరో కాలేజీలో సీటు రావడంతో డబ్బు తిరిగివ్వాలని కోరారు. దీంతో కన్సల్టెన్సీ నిర్వాహకులు స్పందించడం మానేశారు. నగరానికి వచ్చిచూడగా కార్యాలయం మూసి ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రాష్ట్రపతి నిలయంలో విద్యార్థులు



కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విభాగాలకు చెందిన 25 మంది విద్యార్థినీ, విద్యార్థులు శనివారం రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకించి, ఆలోచించేలా చేశామని ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.టి. ఉత్తర ఫల్గుణి, ఎ. గోపాల్, ఎ. సౌజన్య ఉన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 1(ఆంధ్రజ్యోతి)

రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు : ఈటల

దుండిగల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం మెడలు ఒంచి దుండిగల్ గ్రామంలో రైతుల భూములను ఇప్పించేందుకు బీజేపీ పార్టీ రైతుల పక్షాన అండగా ఉంటుందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. దుండిగల్ గ్రామంలో మేడ్చల్ బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఆ భూములే జీవనాధారంగా మూడుతరాల వారు సాగు చేసుకుంటున్న రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. ముందుగా, నోటీసులు, ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వకుండా దౌర్జన్యంగా వారి భూములను లాక్కోవడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర్, పీసరి కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, కావలి గణేష్‌మహేందర్, విజయలక్ష్మి, ఆకుల మల్లేష్, విజయ్, ప్రభాకర్, భానుగౌడ్,శ్రీధర్, గామస్తులు, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

కార్యాలయంలో విద్యుత్ దుర్వినియోగం

కుత్బుల్లాపూర్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : వేసవి కావడంతో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని, పొదుపు చేయాలని ప్రభుత్వం వివరిస్తూ ప్రజలను చైతన్యపరుస్తుంది. ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని విభాగాల అధికారులు కూడా విద్యుత్‌ను పొదుపు చేయాలని మాటల రూపంతో పాటు అక్కడక్కడ గోడలపై సూక్తులు కూడా రాయిస్తారు. కానీ నగర శివారులోని గాజులరామారం సర్కిల్ అధికారులు మాత్రం అవేమీ తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. సర్కిల్ కార్యాలయం మొదటి అంతస్తులోని ఇంజనీరింగ్ అధికారుల చాంబర్లతో పాటు గ్రౌండ్ ఫ్లోర్‌లోని చాంబర్లలో అధికారులు, సిబ్బంది ఎవరూ లేకపోయినా విద్యుత్ దీపాలు, ఫ్యాన్‌లు తిరుగుతున్నాయి. ఒకరికి సూక్తులు చెప్పే ముందు మనం ఏం చేస్తున్నామో గ్రహించాలని కార్యాలయానికి వచ్చే ప్రజలు సూచిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్‌ను దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ఇంజనీరింగ్ అధికారుల చాంబర్‌లో వెలుగుతున్న లైట్లు, తిరుగుతున్న ఫ్యాన్లు



గ్రౌండ్ ఫ్లోర్‌లో అధికారులు, సిబ్బంది లేకపోయినా వెలుగుతున్న లైట్లు, తిరుగుతున్న ఫ్యాను

వేసవిలో కోతలు లేకుండా విద్యుత్ సరఫరా

● డీఈ పోతరాజ్ జాన్

పేట్‌బషీబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ముందు ముందు ఎండలు విపరీతంగా పెరగనుండటంతో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉంటుందని మేడ్చల్ డీఈ పోతరాజ్ జాన్ అన్నారు. శనివారం ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ముచ్చటించారు. అందుకే ముందుగానే నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు.

● మేడ్చల్ సబ్ డివిజన్ పరిధిలో ఎన్ని సర్వీస్‌లు ఉన్నాయి?

సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఇళ్లు, పరిశ్రమలు, దుకాణాలకు గాను 3,67,844 సర్వీస్‌లు ఉన్నాయి. ఇందులో 2,68,136 సింగిల్ ఫేజ్, 3 ఫేజ్, 78,097 సర్వీస్‌లు ఉన్నాయని తెలిపారు.

● విద్యుత్ డిమాండ్ ఎలా ఉంది?

ఈ ప్రాంతంలో పరిశ్రమలు అధికంగా ఉండడంతో వినియోగం ఎక్కువగానే ఉంటుంది. ఈ ఏడాది మరింతగా పెరిగే అవకాశం ఉంది. పరిస్థితులను అధిగమించేందుకు సమ్మర్ ప్లాన్ రూపొందిస్తున్నాం.

● సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రత్యేకత ఏమిటి?

మార్చి, ఏప్రిల్‌లో ఎండల తీవ్రతతో వినియోగం పెరుగుతుంది. డిమాండ్‌కు తగినట్లుగా సరఫరా చేసేందుకు అన్ని ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

● బకాయిల వసూళ్లలో ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

వినియోగదారులు బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నా, పెండింగ్‌లో ఉన్నవాటిని సిబ్బంది వసూళ్లు చేస్తున్నారు.

● అత్యవసర సమయాల్లో సిబ్బంది స్పందించడం లేదు దీనిపై మీ అభిప్రాయం?

స్పందించని సిబ్బందిని మా దృష్టికి తీసుకొస్తే వారిపై యాక్షన్ తీసుకొంటామన్నారు.

● విద్యుత్ కోతలపై మీ స్పందన ఏమిటి?

సాధ్యమైనంత వరకు కోతలు లేకుండా చూస్తాం. ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు ఉంటే ముందుగా సమాచారం ఇస్తాం.



ఇంటర్వ్యూ



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ,ఎస్ఐలు

రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా

జీడిమెట్ల, మార్చి1(ఆంధ్రజ్యోతి): రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తామని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా శనివారం ఉదయం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన రౌడీషీటర్ల ఇళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వారి ప్రవర్తన సరళిని బట్టి ఈ దాడులు నిర్వహించినట్టు మల్లేష్ తెలిపారు. వారు తమ ప్రవర్తనను మార్చుకుని, సక్రమమైన మార్గంలో జీవిస్తే అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. లేదంటే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు ప్రేమ్ సాగర్, సత్యనారాయణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు ఇంకా కొనసాగుతాయని తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొన్న వాహనం

దుండిగల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : గుర్తు తెలియని వాహనం గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బౌరంపేట్ స్నేక్‌పార్కు దారిలో 45 సంవత్సరాల గుర్తుతెలియని వ్యక్తిని వాహనం ఢీకొట్టింది. దీంతో స్థానికులు దుండిగల్ పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలపాలైన వ్యక్తిని సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వ్యక్తి స్పృహలో లేడని, అతడి ఒంటిపై తెల్లని పంచె, ఎరుపురంగు టీషర్టు ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిస్తే దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. లేదా 8712663279, 8341951951 నంబర్లకు సమాచారాన్ని ఇవ్వాలన్నారు.



చికిత్స పొందుతున్న వ్యక్తి